క్లుప్తంగా

నేడు బూసాయవలసలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

రామభద్రపురం: మండలంలోని బూసాయవలస, ముచ్చర్లవలస గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమామణి ఓ ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పాల్గొనే ఈ కార్యక్రమానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు కూడా వస్తారని, మండల స్థాయి అధికారులంతా హాజరు కావాలని కోరారు. ఇదిలా ఉండగా, ఉదయం 11 గంటలకు నాయుడువలసలో ఆర్‌బీకే భవనం, మధ్యాహ్నం 12 గంటలకు బూసాయవలసలో సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్ భవనాలను ప్రారంభించనున్నట్లు పంచాయతీరాజ్ డీఈఈ అప్పారావు తెలిపారు.

ఆకట్టుకున్న సత్యసాయి నామసంకీర్తన

రాజాం: స్థానిక పట్టణంలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా 98వ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు చేపట్టిన నగర సంకీర్తన, సత్యసాయి నామ సంకీర్తన ఆకట్టుకున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా బాబానగర్‌లోని శివం మందిరంలో పలువురు పేద మహిళలకు సత్యసాయి భక్తులు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

25న మహాసభ

వంగర: మండల కేంద్రంలో ఈ నెల 25వ తేదీన జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలకు కార్మికులంతా తరలిరావాలని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమణ కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



పోలీస్ చెక్‌పోస్టు వద్ద కారు డిక్కీ తెరిచి, తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ సురేంద్రనాయుడు

రామభద్రపురం: మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు ఆదివారం వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ఎస్పీ దీపికా పాటిల్ ఆదేశాల మేరకు ఎస్‌ఐ సురేంద్రనాయుడు సిబ్బందితో కలిసి అటువైపుగా వెళ్లే ప్రతీ వాహనంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. రామభద్రపురం అంతర్‌రాష్ట్ర కూడలి కావడంతో ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి గంజాయి, ఖైనీ, గుట్కా వంటి మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరిగే అవకాశం ఉన్నందున వాటి రవాణా అరికట్టడమే లక్ష్యంగా సోదాలు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

పంటకోత ప్రయోగం



పంటకోత ప్రయోగం చేస్తున్న దృశ్యం

రేగిడి: మండలంలోని గుళ్లపాడు గ్రామంలో రైతు దార్లపూడి రవి సాగు చేస్తున్న వరి పంట పొలంలో పంటకోత ప్రయోగం ఆదివారం చేపట్టారు. ఎకరాకు 35 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చినట్లు ప్రకృతి వ్యవసాయం రీజనల్ టెక్నికల్ అధికారి హేమసుందర్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడితో పాటు ఆరోగ్యవంతమైన పంట చేతికి వస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్‌పీ పైల తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుపై రైతుల ఆసక్తి



ఖండ్యాంలో సాగు చేస్తున్న పామాయిల్ పంట

రేగిడి: మండలంలోని ఖండ్యాం, వెంకటాపురం, కొమెర గ్రామాల్లోని రైతులంతా పామాయిల్ సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. ప్రభుత్వం రాయితీపై మొక్కలు పంపిణీ చేస్తుండడంతో ఈ పంట వేసేందుకు రైతులు ఉత్సుకత చూపుతున్నారు. మూడేళ్ల వయసుకే పూత దశకు వచ్చే ఈ పంట 25 ఏళ్ల పాటు రైతుకు ఫలసాయం అందిస్తుందని వ్యవసాయ శాఖాధికారి గురుగుబెల్లి మురళీకృష్ణ తెలిపారు.

మెరుగైన వైద్యం అందించండి

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం ఫోర్ట్: గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఎల్. కోట గవరవీధిలో గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్నారులకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ బాధితులను ఆదివారం పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ పీఏ రమణ, డాక్టర్ శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: పట్టణ సమీపంలోని భైరిసాగరం వద్ద శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ బొత్స రమణమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి యాగం

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని కళింగ వైశ్య భవనంలో లక్ష్మీగణపతి యాగంను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. అయ్యప్పస్వామి దీక్షాపరులు చేపట్టిన ఈ యాగంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పాల్గొని, పూజలు చేశారు. ఎమ్మెల్యే శంబంగిని దుశ్శాలువాతో సన్మానించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



జిల్లేడు ద్రావణం తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

రేగిడి: మండలంలోని సోమరాజుపేట, అంబకండి గ్రామాల్లోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఆదివారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌చార్జ్ నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యవంతమైన పంటలు సాగు చేయవచ్చని, అధిక దిగుబడులు కూడా వస్తాయన్నారు. ప్రకృతి సాగు వైపు రైతులంతా దృష్టిసారించాలన్నారు. అనంతరం జిల్లేడు ద్రావణం, తూటికాడ కషాయం తయారీ, ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీలు లక్ష్మంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

రాజాం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో 35 మంది పాల్గొని, వివిధ ముగ్గుల వేసి, ప్రతిభ చాటుకున్నారు. విజేతలకు ఈ నెల 20వ తేదీన బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి వై.అమర్నాథ్ తెలిపారు.

అమ్మవారికి క్షీరాభిషేకం

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి ఆలయంలో ప్రధాన అర్చకులు ఆరవెల్లి రవిశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆదివారం పంచామృతాభిషేకాలు చేశారు. అమ్మవారికి ప్రత్యేకమైన రోజు కావడంతో ప్రతీ ఆదివారం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించ డం ఆనవాయితీగా వస్తోంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయం వద్ద భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, వైస్ చైర్మన్ సూరు కుమార్ నేతృత్వంలో మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.

కాలినడకన.. తిరుమలకు..



తిరుమలకు వెళ్తున్న వెంకటేశ్వరస్వామి దీక్షాపరులు

రాజాం సిటీ: వెంకటేశ్వరస్వామి మాల ధరించిన భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానానికి కాలినడకన ఆదివారం పయనమయ్యారు. రాజాం ప్రాంతానికి చెందిన పడాల గుణవెంకటేష్, వావిలపల్లి కన్నయ్య గురుస్వామి ఆధ్వర్యంలో రాజాం, ఉంగరాడమెట్ట, పాలకొండకు చెందిన 15 మంది దీక్షాపరులు బయలుదేరారు. స్థానిక అంబేడ్కర్ జంక్షన్ వద్ద కాలినడకన తిరుమలకు వెళ్తున్న వీరికి మహిళలు హారతులిచ్చారు. డిసెంబర్ 23వ తేదీన జరగనున్న వైకుంఠ ఏకాదశి నాటికి తిరుమల చేరుకుంటామని భక్తులు తెలిపారు. వీరంతా దారి పొడవునా గోవింద నామాన్ని స్మరిస్తూ ముందుకు వెళ్తుండడంతో వారు వెళ్లిన చోట ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది.

శివాలయంలో ప్రత్యేక పూజలు

బొండపల్లి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షిస్తూ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ ఆధ్వర్యంలో నెలివాడ గ్రామ శివాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి బొత్స ఇటీవలే హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని ఇంటికి ఆరోగ్యంగా చేరుకోవాలని కొబ్బరి కాయలు కొట్టి అభిషేకాలు చేశారు. నాయకులు పి.రాము నాయుడు, ఎం.కృష్ణ, టి.త్రినాథ, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి ఘననివాళి



రేగిడి: శాఖా గ్రంథాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న పాఠకులు, విద్యార్థులు

రేగిడి: స్థానిక శాఖా గ్రంథాలయంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 106వ జయంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ పి.ఈశ్వరరావు, పాఠకులు కలిసి, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం దేశాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

బాడంగి: మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముగడ వెంకటరమణ మిఠాయిలు పంపిణీ చేశారు. అంతకుముందు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు.

నేడు' వై ఏపీ నీడ్స్ జగన్'

వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేటలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు ఆదివా రం ఓప్రకటనలో తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

పెదకాదలో..

దత్తిరాజేరు: మండలంలోని పెదకాదలో సోమవారం మధ్యాహ్నం 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ గుజ్జ మంగ,ఎంపీటీసీ నాగిరెడ్డి సత్యం ఆదివారం తెలిపారు. ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని కోరారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు

- గ్రంథాలయాల్లో దిశ చట్టం, యాప్‌పై అవగాహన



చీపురుపల్లిలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు



జామిలో దిశచట్టంపై అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు



ఎస్.కోట గ్రంథాలయంలో మాట్లాడుతున్న చరిత్ర ఉపన్యాసకురాలు విజయలక్ష్మి



గజపతినగరంలో అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీస్ రామరాజ్యం



గరివిడి గ్రంథాలయంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం నిర్మల

శృంగవరపుకోట: మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు రూపొందించాయని, వీటిపై బాలికలు, మహిళలు అవగాహన పెంచుకోవాలని అరకు డిగ్రీ కళాశాల చరిత్ర ఉపన్యాసకురాలు విజయలక్ష్మి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో దిశ చట్టం-మహిళా సాధికారతపై చర్చా కార్యక్రమాన్ని లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. దిశ చట్టం, దిశ యాప్, పలు చట్టాల గురించి విద్యా ర్థులకు విజయలక్ష్మి వివరించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి

జామి: స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ దిశయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని మహిళా పోలీసులు రామలక్ష్మి, రాధాకుమారి సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా లైబ్రేరియన్ సోము నాయుడు ఆధ్వర్యంలో దిశ చట్టంపై విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు దిశ యాప్ రక్షణగా నిలుస్తుందన్నారు.

ఆడపిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారికి దిశ చట్టం ద్వారా కఠినశిక్షలు విధించనున్న ట్లు వివరించారు. పోక్సో, తదితర చట్టాలను వివరించారు.

ఆడపిల్లలకు రక్షణ 'దిశ'

చీపురుపల్లి: ఆడపిల్లలకు ఎంతో రక్షణగా నిలుస్తున్న దిశయాప్, చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హెడ్‌కానిస్టేబుల్ రమణ చెప్పారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథా లయ వారోత్సవాల్లో భాగంగా దిశ చట్టంపై విద్యార్థులకు ఆదివారం అవగాహన కల్పించారు. ప్రతీ మహిళ తమ మొబైల్‌లో దిశ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూ చించారు. ఆపదలో ఉన్నప్పుడు దిశ యాప్ ద్వారా వారిని రక్షిం చేందుకు అవకాశం ఉంటుంద న్నారు. జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు వి.మోహనరావు, జి.వి. రమణ గేయాలతో దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. శాఖాగ్రంథాలయ అధికారి ఎ.బుచ్చింనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పించండి

గజపతినగరం: దిశ చట్టం, యాప్ గురించి విద్యార్థులు తెలుసుకుని తమ ఇంట్లో, సమీప నివాసాల్లోని మహిళలకు అవగాహన కల్పించాలని గజపతినగరం గ్రామ సచివాలయం మహిళ పోలీస్ కె.రామరా జ్యం సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో దిశ చట్టంపై పాఠకులు, విద్యార్థులకు ఆదివారం ఆమె అవగాహన కల్పించారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ దిశ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని చెప్పారు. లైబ్రేరియన్ వై.స్వప్న, విశ్రాంత అధ్యాపకులు టి.అనంతరావు, బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

చీపురుపల్లిరూరల్(గరివిడి): విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని కొండపాలెం హెచ్‌ఎం నిర్మల సూచించారు. గరివిడి శాఖా గ్రంథాలయంలో విద్యార్థి నులకు దిశ చట్టం, మహిళా సాధికారతపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహి ళలకు అన్నిరంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, విద్యార్థినులు చక్కగా చదువుకోవాలని చెప్పారు.

తప్పుడు ఆరోపణలు తగవు

బొబ్బిలి: అధికారులపై తప్పుడు ఆరోపణలు తగవని వీర బొబ్బిలి సైనిక సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షుడు మరడ అప్పారావు అన్నారు. ఆదివారం పాత బొబ్బిలిలో జరిగిన మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారిగా విశేష సేవలందించిన కృష్ణారావుపై కొందరు మాజీ సైనికులు తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. సంఘ సమస్యలను ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించుకునే ప్రయత్నం చేద్దామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎక్కువ సార్లు రక్తదానం చేసిన మాజీ సైనికుడు బొడ్డేపల్లి రామకృష్ణను దుశ్శాలువాతో సత్కరించారు. సమావేశంలో ఆర్డినరీ కెప్టెన్ జి.పుల్లయ్య, మాజీ సైనికుల హక్కుల పోరాట సమితి జాయింట్ సెక్రటరీ నాయుడు పాల్గొన్నారు.

'హర్ దిల్ మే వైఎస్సార్-హమ్ సబ్ జగన్‌కే సాథ్'



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అబ్దుల్ హమీద్

రాజాం: ముస్లింల అభ్యున్నతికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని విజయనగరం జిల్లా వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ తెలిపారు. స్థానిక పట్టణంతో పాటు రాజాం మండలంలోని పొగిరి, కంచరాం గ్రామాలు, రేగిడి మండలంలోని తాటిపాడు గ్రామంలో హర్ దిల్ మే వైఎస్సార్-హమ్ సబ్ జగన్ కే సాథ్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాల్లోని మసీదులను సందర్శించి, అక్కడి ముస్లిం పెద్దలతో కాసేపు మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల అభ్యున్నతికి పాటుపడుతున్న తీరును ప్రశంసిస్తూనే టీడీపీ హయాంలో ముస్లింలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. మన ముస్లిలంతా సీఎం జగనన్నకు అండగా నిలవాలని కోరారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కంబాల జోగులు సలహాలు, సూచనలతో నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ద్వారా ప్రచారం చేస్తున్నామన్నారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

దిశ యాప్‌తో మహిళలకు రక్షణ



మాట్లాడుతున్న ఎస్‌ఐ జయంతి

బాడంగి: రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి, అందుబాటులోకి తీసుకువచ్చిన దిశ యాప్‌తో మహిళలకు రక్షణ కలుగుతుందని ఎస్‌ఐ ఆర్.జయంతి అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో దిశ చట్టంపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చట్టం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలపై దాడులు తగ్గాయన్నారు. మంచి నడవడికతో ఉత్తమ పౌరులుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఆర్.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గురుదేవ ట్రస్టు సేవలు అమోఘం



మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- ట్రస్టుకు రూ.లక్ష విరాళం



కృత్రిమ అవయవాల గురించి వీరభద్రస్వామికి వివరిస్తున్న ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబు

కొత్తవలస: గురుదేవ చారిటబుల్ ట్రస్టు 25 ఏళ్లుగా దివ్యాంగులు, అభాగ్యులకు అందిస్తున్న సేవలు అమోఘమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళపాలెం గ్రామంలో ని గురుదేవ చారిటబుల్ ట్రస్టు 25వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల హాజ రయ్యారు. ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న సూపర్ స్పెషాలటీ ఆస్పత్రిని, దివ్యాంగులకు అందిస్తు న్న కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆస్పత్రి, కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం సేవలను ట్రస్టు చైర్మన్ రావర్తి జగదీష్‌బాబు డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మనం సేవ చేస్తే..దైవం తిరిగి మనకు మేలు చేస్తుందనే నమ్మకంతో ప్రతీ ఒక్కరు సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవాకార్యక్రమాలకు తన వంతు సాయంగా లక్ష రూపాయల విరాళం అందజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి సాయం అందేవిధంగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. అలాగే పలు గ్రామాల నుం చి వచ్చిన భజన, కోలాటం బృందాలకు చీరలు, భజన పరికరా లను అందజేశారు. కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, గాయత్రి ఆస్ప త్రి కార్యదర్శి డాక్టర్ పి.సోమరాజు, ట్రస్టు వైస్ చైర్మన్ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే ఏదైనా సాధించగలం

చీపురుపల్లిరూరల్(గరివిడి): శిష్టకరణాలు అంతా ఐకమత్యంతో ఉండాలని, ఐకమత్యంతోనే ఏదైనా సాధించగలమని శిష్టకరణాల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.పి. గౌరీశ్వరరావు అన్నారు. గరివిడిలో గరివిడి, గుర్ల, మెరకము డిదాం మండలాల శిష్టకరణాల కార్తీక వనభోజనాలు ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో శిష్టక రణాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, మళ్లీ ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి కూడా శిష్టక రణాలకు అంతే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. శిష్టకరణాలను రాజశేఖర్‌రెడ్డి బీసీ జాబితాలో చేర్పితే... జగన్ మోహన్‌రెడ్డి ఓబీసీలో చేర్పించేందుకు సిఫార్సు చేశారని తెలిపారు. అనంతరం వనభోజనాలు చేశారు. పిల్లలు, పెద్దలు సందడిగా గడిపారు. ఆసంఘం జిల్లా కోశాధికారి వాంద్రంగి వెంకటేష్, ఉపాధ్యక్షుడు లావర ప్రభాత్‌కుమార్, మూడు మండలాల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గుర్ల: శాలివాహనుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం తెలిపారు. మండల కేంద్రంలోని దత్త ఎస్టేట్‌లో ఆదివారం శాలివాహన కులస్తుల కార్తీక వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ శాలివాహనులకు (కుమ్మరి) అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. అనంతరం చిన్నారులు, మహిళలు నృత్యాలతో సందడి చేశారు. మండేపూడి పురుషోత్తం, శాలివాహన జిల్లా కమిటీ అధ్యక్షుడు కొనూరు రమణ, సభ్యులు రాలి శ్రీనివాసరావు, ఉబ్బిసెట్టి అప్పలస్వామి, అంబటి శ్రీనివాసరావును శాలివాహనులంతా సత్కరించారు.